## ప్రశ్న:

### “క్రొత్త నిబంధన సంఘానికి యాజకులున్నారా?”

## జవాబు:

బైబిల్లోని పెద్ద చర్చనీయాంశాల్లో ఒకటి “యాజకత్వం” అని పిలువబడుతోంది. ఈ చర్చనీయాంశం క్రొత్త, పాత నిబంధనల గుండా దూసుకొని పోతుంది. ఈ అంశాన్ని దగ్గరకు వచ్చి తిలకించుదాం.

### క్రొత్త పాత నిబంధనల మధ్య వ్యత్యాసం

పాత నిబంధనలో యాజకత్వము సార్వత్రికమైనది కాదు. ఇశ్రాయేలీయులందరు యాజకులుగా పని చేయడానికి అంగీకరింపబడలేదు. అహరోను, అతని కుమారులు, అతని కుమారుల కుమారులు “యాజక ధర్మం జరిగించడానికి నియమింపబడ్డారు,” తక్కినవారు యాజక ధర్మాన్ని జరిగించబూనుకొంటే “వారు చంపబడేవారు” (సంఖ్యా. 3:10).

పాత నిబంధనలో ప్రత్యేక గోత్రానికి చెందిన యాజకత్వం క్రొత్త నిబంధనలో భాగం కాదు. దానికి భిన్నంగా, “క్రైస్తవుడు” అనే పేరు ధరించినవారందరు (1 పేతురు 4:16) రాజులైన యాజకులుగా సృష్టికర్తచేత ఘనపరచబడ్డారు. ప్రభువైన యేసుద్వారా, ఆయన సంఘ సభ్యులు అర్పించే, దేవునికి అనుకూలములగు “ఆత్మ సంబంధమైన” బలులు అక్షరార్థమైనవి కావు సుమీ (1 పేతురు 2:5, 9). “మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను కడిగి,” మరియు “తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యము గాను యాజకులనుగాను” చేసిన క్రీస్తునకు “మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగునుగాక, ఆమెన్” అని యోహాను స్తుతించుచున్నాడు (ప్రకటన 1:5, 6).

వధింపబడియు మరల బ్రదికిన గొర్రెపిల్ల తన రక్తమిచ్చి ప్రతి వంశంలోను ఆయా భాషలు మాట్లాడువారిలోను ప్రతి జనములోను ప్రతి ప్రజలోను మనుష్యులను కొని వారిని దేవునికి ఒక రాజ్యముగాను యాజకులుగాను చేసినందుకు ఆయనకు పాడిన స్తుతి గీతాన్ని యోహాను రికార్డు చేశాడు (ప్రకటన 5:9, 10). ఈ యాజకులు “తమ జీవితాలను ఆయనకే సమర్పించుకుంటారు”[1] అలాగున, క్రొత్త నిబంధన యాజక తెగను ప్రత్యేకంగా తక్కిన వారి మధ్య హెచ్చించడంగాక, క్రైస్తవులందరిపై – స్త్రీలుగాని, పురుషులుగాని, వృద్ధులుగాని, యువకులుగాని – అందరిని ఒకే విధంగా చూస్తుంది.

## క్రొత్త నిబంధనకు మానవ పారంపర్యాలకు మధ్యగల వ్యత్యాసం

ప్రత్యేకమైన యాజక వర్గానికి అనుకూలంగా జనులలో ప్రబలిన మతాలు క్రొత్త నిబంధన భావనను విడిచిపెట్టాయి. "సామాన్య" క్రైస్తవుల పాపాలను "క్షమించే" అధికారం మత సంబంధమైన యాజకులకున్నట్టు బోధింపబడుతోంది. విడుదల చేసే అధికారం ("నేను నిన్ను విడుదల చేస్తున్నాను") కథోలిక్ థియోలజీ నిఘంటువు "ఆచార్యాధిపత్యాన్ని" వర్ణిస్తుంది. ఈ అధికారము క్రీస్తుచేత అపొస్తలులకు, వారి వారసులకు, అధ్యక్షులకు, యాజకులకు యివ్వబడిందేగాని, నమ్మకమైన వారికందరికి యివ్వబడలేదని కూడా వారి నిఘంటువు అంటుంది. సామాన్యమైన విశ్వాసి (పాపాలు) ఒప్పుకునే బూత్, కనీసం సంవత్సరానికి ఒక్కసారి వినే, కుర్చీ ఇనుప తడిక వేసి యుంటుంది. (కొన్ని సార్లు దీన్ని "ఈష్టర్ డ్యూటీ" అని అంటారు.) ఒకడు దీనితో సమ్మతింపకపోతే, అతడు వెలివేయబడతాడు. ఏదియెలాగున్నా, కథోలిక్ థియోలజీ నిఘంటువులో చెప్పబడినట్టు, "కౌన్సిల్ ఆఫ్ ట్రెంట్‌వరకు సంఘాల్లో యిలాటి పాపాలు ఒప్పుకునే ఏర్పాట్లు అమర్చబడలేదు, మరియు శనివారం సాయంత్రం ఆరునుండి తొమ్మిదివరకు అపొస్తలులు కూర్చుండి వింటున్నారనేది హాస్యాస్పదంగా ఉంటుంది."

### పాత నిబంధన సమాంతరాలు

పాత నిబంధన యాజకత్వం ప్రత్యేకమయ్యిందని, అది క్రొత్త నిబంధన వంటిది కాదని మనం ముందుగానే చూచాం. అయినా, అహరోను యాజక సేవకును, క్రొత్త నిబంధన యాజకత్వానికి పోలికలున్నాయి. వాటిలో ఏడింటిని ఆలోచించుదాం:

1. **ప్రక్షాళనము.** (కడుగుకొనుట) యాజకులుగా అహరోను, అతని కుమారులును సేవలు జరిగించక ముందు, ప్రత్యక్ష గుడారపు ద్వారము వద్దకు వారిని తోడుకొని వచ్చి, "నీళ్లతో" వారు కడుగబడతారు (నిర్గమ. 29:4; 40:12). అలాగే, నేడు జనులు క్రైస్తవులు కాకముందు, బాప్తిస్మమందు వారి శరీరములు ప్రక్షాళనము చేయబడతాయి (అపొ. 22:16; 1 కొరింథీ. 6:11; ఎఫెసీ. 5:26; తీతు 3:5; హెబ్రీ. 10:22లను చూడు).

2. **ప్రోక్షింపబడుట.** అహరోనును, అతని కుమారులును యాజకులుగా సేవచేయక ముందు, పొట్టేలు యొక్క రక్తము వారిపై ప్రోక్షింపబడాలి (నిర్గమ. 29:21). అలాగే, నేడు జనులు యాజకులుగా సేవచేయక ముందు సాదృశ్యంగా క్రీస్తు రక్తము వారి హృదయములమీద ప్రోక్షింపబడాలి (హెబ్రీ. 10:22; 12:24; 1 పేతురు 1:2).

3. **అభిషేకము.** అహరోనును, అతని కుమారులును సరిగా ప్రతిష్ఠింపబడుటకుగాను "పరిశుద్ధమైన అభిషేక తైలము" ("సుగంధ ద్రవ్యమేళకుని పనిచొప్పున") తీసికొని, వారి దేహములకు పూసి వారిని అభిషేకింపవలెను (నిర్గమ. 30:23–30). ఒలీవా నూనెను గూర్చియు, సుగంధ ద్రవ్యములను గూర్చియు (లవంగిపట్ట, నిమ్మగడ్డి నూనె, ఒలీవ నూనె) మోషేకు ప్రత్యేకముగా సూచింపబడింది.

యాజకుల దేహమునుండి అహ్లాదకరమైన పరిమళ వాసన బయలుదేరుతుంది (కీర్తన.

133:1, 2), “వారి అభిషేకము తరతరములకు వారికి నిత్యమైన యాజకత్వ సూచనగా” ఉండునని దేవుడు తెలియజేశాడు (నిర్గమ. 40:15).

దీనికి సమాంతరంగా, క్రైస్తవులు వారి దేహములు పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారా కడుగబడి, వారి హృదయములు ప్రభువైన క్రీస్తు రక్తంతో ప్రోక్షింపబడిన తరువాత, వారు కూడా అభిషేకాన్ని పొందుతారు. తనకు విధేయులైనవారికి దేవుడు పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు (అపొ. 5:32). అలా ఒక వ్యక్తిని అభిషేకించేవాడు దేవుడేయని పౌలు తెలుపుతాడు. ఆయన మనకు ముద్ర వేసి, ఆత్మ అను సంచకరువును దేవుడు మన “హృదయములలోనికి” పంపుతాడు (2 కొరింథీ. 1:22).

4. **వస్త్రధారణ.** అహరోనుకును అతని కుమారులకును ప్రత్యేకమైన సేవా వస్త్రములు “పేనిన సన్ననారతో” చేయాలని దేవుడు ఆజ్ఞాపించాడు (నిర్గమ. 35:19; 39:1). “వారి మానమును కప్పుకొనుటకు,” పరిశుద్ధ సేవ చేయునప్పుడు “వారు దోషులై చావక యుండునట్లు” నార లాగులను ధరించుకొని ఉండవలెను (నిర్గమ. 28:42, 43), “నేత పనియైన నార చొక్కాయిలను సన్న నార పాగాను, అందమైన సన్న నార కుళ్లాయిలను” వారికి చేయాలి (నిర్గమ. 39:27–29). వారికి “అలంకారమును ఘనతయు” కలుగునట్లు తలపాగాలతో పాటు సమస్తము ఉండాలి (నిర్గమ. 28:40). తన సుగంధ సంభార పరిమళంచేత దేవుని ప్రత్యేకమైన ప్రతినిధి అలంకరింపబడడం మాత్రమేగాక, అతని వస్త్రధారణ ఆకర్షణీయంగా వానిని చేస్తుంది. ఎవరి జీవితాలు పవిత్రంగాను, సమర్పణతో కూడినవిగాను ఉండి, పరిశుద్ధ అలంకరణతో దేవుని సేవించునప్పుడు (2 దినవృ. 20:21; కీర్తన. 29:2), దేవుడైన యెహోవా సంకల్పించినట్టే సమస్తం జరుగుతోంది.

సరియైన అంగీకార యోగ్యమైన క్రైస్తవ వస్త్రధారణలో అణకువ ఉండాలి, క్రైస్తవ స్త్రీల విషయంలో తగు మాత్రపు వస్త్రాలకంటె ఎక్కువగా చెప్పబడింది: వస్త్రధారణ మర్యాదగాను, క్రమబద్ధంగాను ఉండాలి (Gk.: *kosmio*; 1 తిమోతి 2:9). క్రైస్తవ స్త్రీలైతే, బాహ్యపు అలంకరణకంటే, సాధువైనట్టియు, మృధువైనట్టిదియునైన గుణము అనే అక్షయ అలంకారం, తమ అంతరంగానికి సంబంధించినదైయుండాలి (1 పేతురు 3:4). క్రైస్తవ పురుషులకు ప్రత్యేకమైన బోధ యింకా ఏమీ యియ్యబడలేదు. అంటే, వారు కూడా స్త్రీల వలెనే హృదయపు అలంకారానికి ప్రాధాన్యత యివ్వవలసిందని, పై వేషానికి కాదని అందు గుప్తం చేయబడింది. ఈలాటి వస్త్రధారణగలవారై తీర్పు దినాన తమ దిసమొల సిగ్గు కనబడకుండ కన్పిస్తారు (2 కొరింథీ. 5:3 చూడు). నిలిచియుండే క్రైస్తవ వస్త్రధారణ అక్షరార్థమైన సన్నపునార వస్త్రాలు కాదు గాని, “నిర్మలములునైన సన్ననార వస్త్రములు” పరిశుద్ధుల నీతి క్రియలే (ప్రకటన 19:8). అదృశ్యమైన వస్త్రధారణపై తమ దృష్టి నిలుపవలసిందిగా క్రొత్త నిబంధన క్రైస్తవులు బోధించబడ్డారు:

> కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి. ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకనినొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి (కొలస్సీ. 3:12–14).

5. స్వభావం. అహరోను యింటివారైన యాజకులు మోషేద్వారా అనుగ్రహింప బడిన దైవ సందేశాన్ని జాగరూకతతో అనుసరించే స్వభావం కలిగియుండాలి. దేవుడైన యెహోవా ఆజ్ఞాపించిన సేవా విధానంలో గర్విష్టులై ఆయన మాటలకు దేనినైనా కలుపుటగాని, తీసివేయుటగాని చేయకూడదు (ద్వితీయో. 4:2; 12:32; సామె. 30:6). బుద్ధిపూర్వకంగాని పాపాల క్షమాపణ కొరకు దేవుని ధర్మశాస్త్రము ఏర్పాటు చేసింది (లేవీ. 5:18; సంఖ్యా. 15:27, 28). అయినా; ఉద్దేశపూర్వకమైన పాపముల విషయమై దేవుడు యిలా సెలవిచ్చాడు:

> అయితే దేశమందు పుట్టినవాడేగాని పరదేశియేగాని యెవడైనను సాహసించి పాపము చేసినయెడల వాడు యెహోవాను తృణీకరించినవాడగును. గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండ కొట్టివేయబడును; వాడు యెహోవా మాటను అలక్ష్యము చేసి ఆయన ఆజ్ఞను మీరినందున నిశ్చయముగా కొట్టివేయబడును; వాని దోషశిక్షకు వాడే కారకుడు (సంఖ్యా. 15:30, 31).

నాదాబు అబీహులనే అహరోనుయొక్క కుమారుల అవిధేయతను గూర్చి చదవడం వలన మనకు దిగ్భ్రమ కలుగుతోంది. ఎలీయాజరు, ఈతమారుకంటె పెద్దవారైన వీరిద్దరు, ప్రత్యేకమైన ఘనతను అనుభవించారు. సీనాయి కొండ సగం ఎత్తువరకు తన తండ్రి, పినతండ్రి, ఇశ్రాయేలు డెబ్బదిమంది పెద్దలతోకూడా నడిచి వెళ్లారు. అక్కడ ఒక ఆశ్చర్య కరమైన సంగతి సంభవించింది:

> తరువాత మోషే అహరోను నాదాబు అబీహు ఇశ్రాయేలీయుల పెద్దలలో డెబ్బదిమందియు ఎక్కిపోయి ఇశ్రాయేలీయుల దేవుని చూచిరి. ఆయన పాదముల క్రింద నిగనిగలాడు నీలమయమైన వస్తువు వంటిదియు ఆకాశమండలపు తేజమువంటిదియు ఉండెను. ఆయన ఇశ్రాయేలీయులలోని ప్రధానులకు ఏ హానియు చేయలేదు; వారు దేవుని చూచి అన్నపానములు పుచ్చుకొనిరి (నిర్గమ. 24:9-11; సంఖ్యా. 3:2 చూడు).

అంతగా ఘనపరచబడిన వీరిద్దరు, తరువాత "వేరొక అగ్ని"ని దేవుని సన్నిధికి తెచ్చారు (లేవి. 10:1, 2; 16:12 చూడు). ఆ యిద్దరు యాజకులు గర్వించి చేసిన కార్యాన్ని దేవుడు చూచి చూడనట్టుగా ఉండలేదు, గనుక ఆ యాజకులు సజీవంగా దహించబడ్డారు. పరలోకపు ఆజ్ఞల యొక్క హద్దుల్లో దేవుని యొక్క భావం ఏమైయుంటుందో వీరిద్దరు యితరులకు మాదిరియైయ్యారు.

నాదాబు అబీహులు దైవికమైన హెచ్చరికకు ఉదాహరణగా క్రైస్తవుల యెదుట నిలిచి యున్నారు (రోమా 15:4). మనం నాయకత్వం తీసికోకుండ (Gk.: *proago*) లేక "బహు దూరం పోకుండ" (Gk.: *parabaino*) క్రీస్తుయొక్క ఆజ్ఞను దాటి వెళ్లకుండేలా (2 యోహాను 9) హెచ్చరిక చేయబడ్డాం. క్రీస్తునుండి అనుగ్రహింపబడిందంతా ఇరవైయేడు (క్రొత్త నిబంధన) రచనలలో ఉన్నందువలన, మత సంబంధమైన విషయాలలో భక్తిగల యాజకుడు, "వ్రాయబడిన దానిని అతిక్రమించడు" (1 కొరింథీ. 4:6). క్రైస్తవుణ్ణి నడిపించే సూత్రం నిషేధింపబడని దేనినైనా చేయవచ్చు అనేది కాదు; అయితే అధీకృతం కాని దేనినీ చేయకూడదు అనేది. శుద్ధజలము, విగ్రహాలు, ధూపము, వాయిద్య సంగీతం, కాండిల్స్, రోజరీస్, నాట్యం, ప్రభురాత్రి భోజనంలో భాగంగా వేపిన కోడిలాంటివి క్రొత్త

నిబంధనలో నేరుగా నిషేధింపబడనవి. అయినా, క్రొత్త నిబంధనచేత అధీకృతమైనవి కావు. క్రొత్త నిబంధన ఆరాధనలో ప్రత్యేకించి చెప్పబడినవే ఆరాధనలో ఉండాలంటే, అపొస్తలుల బోధను అనుసరించి – రొట్టె విరచడం, ప్రార్థన, కృతజ్ఞతతో స్తుతించడం జరగాలి (అపో. 2:42; హెబ్రీ. 13:15). క్రొత్త నిబంధన యాజకులకు వాయిద్య సంగీతమన్నా లేక ధూపం అన్నా, లేక పేల్చిన కోడియన్నా పగ కలిగియుండనవసరం లేదు. కాని, ఆరాధన విషయంలో ప్రభువు చెప్పిన దానికి చేర్చడానికి వారు సాహసించకూడదు. నాదాబు అబీహులు జరిగించిన పాపాన్ని వారు తిరిగి చేయకూడదు.

6. ధూపము. పరిశుద్ధ స్థలములో, ఉదయము సాయంకాలము, పాత నిబంధన యాజకులు, "అది మీ తరతరములకు యెహోవా సన్నిధిని నిత్యమైన ధూపము" గా (నిర్గమ. 30:1–9) ధూప ద్రవ్యాలను వేయాలి. ఈ ద్రవ్యములు (జటామాంసి, గోపి చందనము, గంధపు చెక్క మరియు స్వచ్ఛమైన సాంబ్రాణి) – ఉప్పుగలదియు, స్వచ్ఛమైనదియు, పరిశుద్ధమైనది (సుగంధ ద్రవ్యమేళకుని పనిచొప్పున), కొంచెము పొడిచేసి, కలపబడి–దహించబడినప్పుడు – మేఘమువలె లేచిన ధూపాన్ని యాజకులు అర్పిస్తారు. అది "నేను నిన్ను కలిసికొను ప్రత్యక్షపు గుడారములో" జరుగవలెనని యెహోవా చెప్పెను (నిర్గమ. 30:34–36). "అది మీకు అతి పరిశుద్ధముగా ఉండవలెను." దేవుని ఆరాధించటానికే ఇలాంటి ధూప ద్రవ్యమును దాని మేళనము చొప్పున ఉపయోగిస్తారు. దానివంటి ధూప ద్రవ్యమును వాసన చూచుటకు చేసుకొన కూడదు. అలా చేసుకొనువానిని "తన ప్రజలలోనుండి కొట్టి" వేయును (నిర్గమ. 30:37, 38).

పాత నిబంధనలో యాజకులు దహించే ధూప ద్రవ్యం క్రొత్త నిబంధనలో సంపూర్ణంగా లేకుండ చేయబడింది. అయినా, తమ ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు నామమున మహా దేవునికి క్రైస్తవులు ఉదయ సాయంత్రాలు సమర్పించే ప్రార్థనలు సమాంతరంగా కన్పిస్తాయి (ప్రకటన 5:8; 8:3, 4 చూడు).

7. బలులు. (యాగములు) అహరోను యాజకత్వం యొక్క ప్రధానమైన చర్య బలులు అర్పించడమే (లేవి. 1–7 లను చూడు). విరిగిన మనస్సు, నలిగిన హృదయము, పరిశుద్ధ జీవితము, వారి బలిపీఠముల వద్ద కోడెలయొక్కయు, పొట్టేళ్లయొక్కయు బలులతో విధేయత వెంటాడకపోతే, వారి బలులు దేవునికి అసహ్యమైయుంటాయి (కీర్తన. 40:6; 51:16; 1 సమూ. 15:22; యెషయా 1:11; యిర్మీయా 6:20; 7:22, 23; ఆమోసు 5:22; మీకా 6:6–8). దేవుని యొక్క ఏర్పాటుతో సరియైన స్వభావం, జీవిత విధానం ఏకీభవించినప్పుడు జంతు బలులనుండి లేచిన పొగ, సువాసనగాను, ఈ విశ్వానికే దేవుడైన యెహోవాకు ప్రీతికరంగాను వెళ్లుతుంది.

దేవుడే జంతు బలులను అర్పించ ఆజ్ఞాపించినవాడైనా, "ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము పాపము తీసివేయుట అసాధ్యమని" ఆయనకు తెలుసు (హెబ్రీ. 10:4). అక్షరార్థమైన గొర్రెపిల్లకు పోల్చదగినా, మానవ దేహము గర్భంలో సిద్ధపరచబడి, తరువాత లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్లగా క్రీస్తు ప్రత్యక్షమయ్యారు (హెబ్రీ. 10:5; యోహాను 1:29). కాలము పరిపూర్ణమైనప్పుడు, "మేకలయొక్కయు కోడెలయొక్కయు రక్తముతోకాక, తన సొంత రక్తం ద్వారా," తన్ను తాను "బలిగా అర్పించుకొనుటచేత"

ప్రభువైన యేసు పాపమును తీసివేశారు (హెబ్రీ. 9:12, 26). వ్యక్తిగతమైన ఆయన బలి దైనికమైనదో లేక వార్షికమైనదో కాదు. అట్లయినయెడల జగత్తు పునాది వేయబడినది మొదలు ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసి యుండును. అయితే యుగముల సమాప్తియందు దేవునికి విధేయులయ్యే ప్రతి తరమువారికి వర్తించునట్లుగా ఒక్క సారే ప్రభువు తన్ను తాను బలిగా సమర్పించుకున్నారు (హెబ్రీ. 5:9; 9:15).

క్రైస్తవులు సమర్పించే బలులలో, మేకలయొక్కయు కోడెలయొక్కయు బలులు తీసివేయబడ్డాయి. స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమమైన క్రొత్త నిబంధన (యాకోబు 1:25), క్రైస్తవులను "శరీరసంబంధమైనవిగాక, ఆత్మసంబంధమైన బలులను అర్పించు యాజకులనుగా చేసింది"[2] (1 పేతురు 2:5). క్రైస్తవులర్పించు ప్రీతికరమైన బలులతో స్తుతియాగము, ఆయన నామమును ఒప్పుకొంటూ జిహ్వాఫలమును అర్పించడం చేర్చబడ్డాయి (హెబ్రీ. 13:15). అవసరతలో ఉన్నవారికి ప్రేమతో యిచ్చే ద్రవ్య సహాయము క్రొత్త నిబంధనలో బలి యాగంగా పేర్కొనబడింది (ఫిలిప్పీ. 4:18). పైగా, మన దేహం, మృత అర్పణగా గాక, దేవునికి అనుకూలమును ప్రీతికరమైన సజీవ యాగంగా మన శరీరములను సమర్పించాలి (రోమా 12:1).

## ముగింపు

క్రొత్త నిబంధన క్రైస్తవులకు పరిశుద్ధాత్మ సందేశం ఎంత రమ్యమైనది! పాత నిబంధన పూర్వ చరిత్ర మీద నిర్మింపబడి, హృదయంలోను, జీవితంలోను, గొప్ప సేవచేసే యాజకులుగా పత్రికలు క్రైస్తవులను హెచ్చించుచున్నాయి. పరలోకపు సంకల్పానికి కర్తయై మానవ క్షేమాన్ని నియమించినవానికి మహిమయు మహాత్యమును, ఘనతయు యుగయుగములకు కలుగునుగాక ఆమెన్.

సూచనలు

[1]C.G. Wilke and C.L. Wilibald Grimm, *Greek-English Lexicon of the New Testament*, 12th ed., trans. and rev. Joseph H. Thayer (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1973), 298. (See the entry "*hiereus*.") [2]Ibid. (See the entry "*hierateuma*.")